# చిన్న వెంకన్న హుండీ ఆదాయం

## రూ.2కోట్ల 5లక్షల 16వేలు675




**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ హుండి లెక్కింపు బుధవారం ఉదయం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుతో ప్రమోద కళ్యాణ మండపంలో హుండీ లె క్కించగా 28 రోజులకు గాను భక్తులు సమర్పించిన నగదు రూపేణా రూ.2కోటి 5లక్షల 16వేల 675లు కానుకలు రూపేనా బంగారం 197గ్రాములు వెండి 4 కేజీల 406 గ్రాములు అలాగే పాతవి 500 నోట్లు(11),1000(2),2000(3) వెరశి రూ13వేల 500లు లభ్యమైనట్లు అలాగే 13 పలు విదేశీ కరెన్సీ కూడా లభ్యమైనట్లు ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు.

ఈ క్రమంలో అని విభాగాల ఆలయ ఏఈవోలు సూపరింటెండెంట్ లు,సిబ్బంది సేవకులు పాల్గొన్నారు.

## గణపతి హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**నర్సాపురంరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా బుధవారంచి ట్టవరం గ్రామంలో గణపతి హెూమంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ దంపతులు పాల్గొన్నారు. అనం తరం పట్టణంలోని 18వ వార్డు చర్చి రోడ్డులో శ్రీ బాల గణపతిని దర్శించుకున్నారు.

ఈ సందర్బంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే నాయకర్‌ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన, టిడిపి,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేర గాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### దర్యాప్తులో సినీనటి కేసు ..గంజాయిపై ఉక్కు పాదం, బాలికలపై అత్యాచారాల నిరోధానికి కృషి డీజీపీ సిహెచ్.ద్వారకాతిరుమలరావు



**ఏలూరు,సూర్యబ్యూరో:** హెూంగార్డు నుండి పోలీసు అధికారి స్థాయి వరకు ప్రతి ఒక్క పోలీసు ప్రజలకు జవాబు దారిగా పనిచేసేందుకు మాత్రమే పోలీసు శాఖ ఏర్పాటు చేయబడిందని అందుకు అనుగుణంగా పోలీసు అధికారులు సిబ్బంది ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని చేస్తూ ఉన్నామని రాష్ట్ర పోలీసుశాఖ డిజిపి ద్వారకాతిరుమలరావు అన్నారు.ఏలూరునగరంలోని ఏలూరు రేంజ్ కార్యాలయంను రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఏలూరు రేంజ్ కార్యాలయానికి చేరుకున్న రాష్ట్ర డిజిపిని ఏలూరు జిల్లా పోలీసులు గౌరవ వందనంతో కార్యాలయానికి ఆహ్వానించారు.ఇందులో భాగంగా ఏలూరు రేంజ్ పరిధిలోని ఏలూరు జిల్లా అంబేద్కర్ కోనసీమ జిల్లా పశ్చిమగోదావరి జిల్లా రాజమండ్రి అర్బన్ కాకినాడ జిల్లా తూర్పుగోదావరి జిల్లా కృష్ణాజిల్లాల ఎస్పీలతో ఆయన ప్రత్యేక క్రైమ్ రివ్యూ నిర్వహించారు అనంతరం ఏలూరు రేంజ్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు జిల్లాల ఎస్పీలతో క్రైమ్ రివ్యూ నిర్వహించమని ఈ క్రైమ్ రివ్యూలలో భాగంగా నేరాల నివారణ హత్యలు ప్రాపర్టీ నేరలు అత్యాచారాలు ,బీమైనర్ బాలికలపై నేరాలు డ్రోన్ల వినియోగంతో పోలీసు శాఖ నూతన అంశాలు గంజాయి కేసులు పోలీసు శాఖ అనుసరించబోయే కొత్త పథకాలువంటి వాటిపై చర్చించామని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా విజయవాడ విశాఖపట్నంలో సైబర్ సెల్ పోలీస్టేషన్లో ఏర్పాటు చేయడం జరిగిందని వీటిని రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెల్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేశామని ఆయన అన్నారు సైబర్ నేరాలు ప్రస్తుతం పెరుగుతూ ఉన్నాయని, సైబర్ నెరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతూ ప్రజలను మోసం చేస్తూ ఉన్నారని, అందువల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల అనుసారం ఈ నేరాలను తగ్గించేందుకు వాటి భారిన పడిన ప్రజలను కాపాడేందుకు ఈప్రత్యేకసైబర్‌సెల్ పోలీస్టేషన్లో అవసరమని ఆయన అన్నారు. సైబర్ నేరాలు అనేవి సాధారణంగా సాధారణ నేరాలు అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉంటే ఈ నేరాలు చేసేవారికి మనం ఆసరాకల్పించకుండా ఉండడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు ప్రస్తుతం పోలీసు శాఖ అనుసరిస్తున్న కొత్త విధానంలో సైబర్ నెరగాల వల్లలో పడి సొమ్మును పోగొట్టుకున్న వారికి తిరిగి మరల వారి వారి అకౌంటులకు సొమ్మును పెరిగి తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతుందని అనేకమంది ఫిర్యాదుదారులకు తమ తమ అకౌంట్ల తిరిగి సొమ్మును తిరిగివచ్చేలా సైబర్‌సెల్ పోలీసులు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గంజాయి మాదకద్రవ్యాలు అరికట్టేందుకు ప్రత్యేక నార్కోటెక్ విభాగానికి ప్రతిపాదనలు చేశామని తెలియజేశారు ఈ నార్కోటెక్ విభాగం విభాగం పనితీరును మెరుగుపరిచేందుకు ఏ డిజిస్తాయి అధికారి ఐజి స్థాయి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశామని తెలిపారు జిల్లాకు ఒక పోలీస్ స్టేషన్ చొప్పున నార్కోటిక విభాగానికి కేటాయించనుందామని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు యువతకి ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ చేపట్టడం ఉందని ఆయన అన్నారు పోలీసు శాఖ వెల్ఫేర్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ క్యాంటీన్లను పూర్తిగా అందుబాటులోకి తన ఉన్నామని వాటికి నగదు సహకారం రాష్ట్ర పోలీసు కార్యాలయం నుండి చేనున్నమని తెలిపారు. పోలీసు శాఖలో ఉద్యోగ ఉన్నతలువారిఅర్హతలకు అనుగుణంగా చేపట్టమని ఎవరు అదేరు పడవలసిన అవసరం లేదని కచ్చితంగా వారి వారి అర్హతలనుఅనుసరించి వారికి ఉద్యోగ ఉన్నతలు ఉంటాయని ఆయన హామీ రాష్ట్రంలో 2017వ సంవత్సరంలో ఫింగర్ప్రింట్ విధానాన్ని ఆత్యాధునిక పరిజ్ఞానంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేశామని ప్రస్తుతం ఆ సేవలు అందుబాటులో లేవని తిరిగి ఆ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు కొత్త ప్రణాళికను ఏర్పాటు చేశామని రాష్ట్రంలో ఎక్కడైనా నేరం జరిగితే నిందితుడి వేలిముద్ర సహాయంతో రాష్ట్రంలో ఉన్న అన్నిపోలీస్ స్టేషన్లో నిందితుల వివరాలతో వేలిముద్రలు గుర్తించే విధంగా ఈఫింగర్ ప్రింట్ సిస్టం పనిచేస్తుందని దీంతో పోలీసు శాఖ పనికొంత సులువుఅవుతుందని ఆయన ప్రస్తుతం అనధికారికంగా పక్క రాష్ట్రం తో ఈ వేలిముద్రల గుర్తించే ప్రక్రియను చేపడుతున్నామని ఇకపై అటువంటి అవసరం లేకుండానే రాష్ట్రంలోనే వేలిముద్రల సిస్టమ్ను పునరుద్ధరించాను ఉన్నామని ఆయన అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ హెచ్ ఓ లకు రావలసిన కార్యాలయ ఖర్చుల సొమ్మును వారి వారి ఖాతాలకు త్వరలోనే జమ చేయనున్నామని ఆయన అన్నారు. నేరం చేసిన వారు ఎటువంటి వారైనా ఎంతటి వారైనా చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి వరకు అందరికీ ఒకేలా దర్యాప్తు చేసేలా పోలీసు శాఖలో పనిచేసే సిబ్బందికి దర్శి తీస్తున్నామని తెలిపారు రాష్ట్రంలో లైంగిక దాడులు పెరుగుతున్న నేపథ్యంలోవాటిని నివారించేందుకు చట్టపరమైన శిక్షలు నిందితులకు పడేందుకు ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని ఇప్పటికే సూచనలు అందించమని ఆయన తెలిపారు ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేయనున్నమన్నారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ పై ఇప్పటికే ప్రత్యేక తర్ఫీదు కార్యక్రమం పోలీసుశాఖ సిబ్బందికి ఇస్తున్నామని ఆయన తెలిపారు ఇక సినీనటి కేసు విషయంలో ఇప్పటికే ముగ్గురు అధికారులను సస్పెండ్ చేశామని వారిపై ప్రాథమిక విచారణ కొనసాగుతుందని సాధారణంగా ఐపీఎస్ అధికారులకు ప్రత్యేక నిబంధనలు సాధారణ పోలీసు సిబ్బందికి ప్రత్యేక పోలీసు నిబంధనలు ఉంటాయని నిబంధనలు అనుసరించి వారిని విచారిస్తున్నామని పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనలలో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్లపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం వాటి స్థానంలో కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి సిఫార్సులు పంపించామని అతి త్వరలో అంతే భవనాల స్థానంలో కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటుకు శ్రీకారం చూడటం అని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గంజాయి రవాణా విశాఖపట్నం నుంచి జరుగుతుందనిసాధారణంగా ప్రతి ఒక్కరు అంటూ ఉంటారని కానీగంజాయి రవాణా రాష్ట్రంలోకి మల్కాజిగిరి ప్రాంతం నుండి వస్తుందని,వీటిపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతుందని ఆ ప్రాంతం నుండి రాష్ట్రానికి వచ్చే గంజాయి నిరోధించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర డిజిపితో పాటు ఏలూరు రేంజ్ డీఐజీ ఐజి జి అశోక్ కుమార్ ఏలూరుజిల్లా ఎస్పీప్రతాప్ సింగ్ కిషోర్ పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయూం అష్మి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహారావు కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన ఉమ్మడి ప.గో. జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ దంపతులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్ ఉమ్మడి 'పశ్చిమ'లో వైసీపీకి మరో షాక్



**అమరావతి/ఏలూరు, సూర్యబ్యూరో :** అభివృద్ధిని కాంక్షించి పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరుతున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు నేతృత్వంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ,ఆమె భర్త, వైసిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు వైసీపీకి రాజీనామా చేసి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. పామర్తి అచ్యుత్ గౌడ్, ఈ.అశోక్,ఎస్.కిషోర్, ఎస్.మురళీ, రెడ్డి కిషోర్ టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి నారాలోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## డీజీపీతో కలెక్టర్,ఎస్పీ భేటీ



**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర డిజిపి సిహెచ్. ద్వారకాతిరుమల రావు ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ బుధ వారం మర్యాదపూర్వకంగా కలి శారు. ఏలూరు రేంజ్ ఐజీ కార్యాల యంలో రేంజీ పరిధిలోని 6 జిల్లాల ఎస్పీలతో క్రైమ్ రివ్యూ నిమిత్తం బుధవారం ఏలూరు విచ్చేసిన రాష్ట్ర డిజిపి సిహెచ్.ద్వారకాతిరుమల రావును జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లాలో శాంతిభద్రతల సమస్యల కలెక్టర్ చర్చించారు.

## బాలికలపై లైంగిక వేధింపుల కేసులో వార్డెన్ శశి కుమార్ సస్పెన్షన్



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఎర్రగుంటపల్లి ప్రభుత్వ బి.సి., బాలుర వసతి గృహంలో గ్రేడ్-2 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న బి.శశికుమార్ తనబంధువు భార్యతో కలిసిఏలూరు అమీనాపేటలోని శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమ బాలికల వసతి గృహంలోని బాలికలను శారీరకంగా, మానసికంగా , లైంగికంగా వేధించారని వచ్చిన ఆరోపణలపై విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వారు ఉత్తరువులు జారీ చేసారని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి తెలిపారు. బి.శశికుమార్, గ్రేడ్-2 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ప్రభుత్వ బి.సి., బాలుర వసతి గృహం, ఎర్రగుంటపల్లి వారు శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమ బాలికల వసతి గృహంలోని బాలికలను శశికుమార్ బంధువులు ఫణిశ్రీ, లావణ్యలతో కలిసి శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధించారని,అసభ్యంగా ప్రవర్తిస్తున్నా రంటూ ఆరోపణలతో విద్యార్థినిలు ఏలూరులోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారని, సదరు ఫిర్యాదుననుసరించి జిల్లా బాలల సంరక్షణాధికారితో ప్రాథమిక దర్యాప్తు నిర్వహించడం జరిగిందని వివరించారు. ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా, తదుపరి విచారణ పై జోక్యాన్ని నివారించేందుకుగాను శశికుమార్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విధుల నుండి తొలిగించి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.పూర్తి స్థాయిలో విచారణ జరిగిన తరువాత నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలియజేసారని నాగరాణి తెలిపారు.

## అంగరంగ వైభవముగా గణపతి నిమజ్జనం




**ద్వారకతిరుమల,మేజర్ న్యూస్:** సొసైటీ పెట్రోల్ బంక్ వద్ద శ్రీ గణేష్ మెకానికల్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులను నేత్రాపరం గా నిర్వహించారు.12వ రోజు గణనాధుని నిమజ్జనా కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం ప్రత్యేకముగా గజ ముఖములతో గులాబీ, లిల్లీలు, చామంతి, బంతి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన వాహనంపై ఉంచి పండితులు పుజలు నిర్వహించారు.అనంతరం 12 రోజులు పూజలు అందుకున్న మహా లడ్డు మహా ప్రసాదాన్ని పాట నిర్వహించారు.పాటలో కూరాకుల రూతిబాబు రూ 6,500లకు లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం గ్రామ పురవీధులలో డోలు,సన్నాయి ,మంగళ వాయిద్యాలు, చిత్రవి చిత్ర వేషాలతో, డీజే సౌండ్ సిస్టంతో, కుర్ర కారు డ్యాన్సులతో ఊరేగింపు జరిపారు.భక్తులు టెంకాయలను సమర్పించే హరతులిచ్చారు. దగ్గర్లో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. భారీ అన్న సమారాధన రాణి చిన్నయమ్మరావు చెరువు వీధిలో గణనాధుని 40వ వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం వివిధ రకాల స్వీట్స్ పిండి వంటకాలు తో 2వేల మంది భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాన్ని నిర్వహించారు. ముందుగా స్వామివారి పూజలందుకున్న లడ్డు ప్రసాదాన్ని కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించగా పాటలో రూ 6వేల 500లకు యచ్చు పాట దారుగా యిమ్మడి రత్నాజీ లడ్డు ప్రసాదాన్ని పాడి గణనాధుని దర్శనార్థం వచ్చే భక్తులకు ప్రసాదంగా అందించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి



**భీమవరం,మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని,ప్రతిదినం ఎన్నో జీవితాల్లో ఆరోగ్య దీపాలను వెలిగిస్తున్నారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉన్నారు.బుధవారం భీమవరం ఆదర్శనగర్ లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోటు కిట్స్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిటిడిసి బాబు సుమారు రూ.1.50 లక్షల విలువ కలిగిన 380 రెయిన్ కోటు కిట్స్ ను పారిశుద్ధ కార్మికులకు అందజేయు నిమిత్తం సమకూర్చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నడిచే దేవుళ్ళని కొనియాడారు. మన అందరి ఆరోగ్య బాధ్యతలు వారే మోస్తున్నారన్నారు. పరిశుభ్రతకు మన వంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించగలిగిన వారమవుతామన్నారు.ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్తను ఉంచాలని, అలాగే గృహాల్లోని చెత్తను తడి,పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలన్నారు. మన ఇంటి తోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలోచన చేయాలని, ఇంటిలోని చెత్తను డ్రయిన్స్‌లో వేయడం ఎక్కడపడితే అక్కడ వేయడం చేరాదన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిటిడిసి బాబు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, ట్రస్ట్ మెంబర్ డాక్టర్ ప్రియాంక వర్మ, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి మేకా శేషుబాబు సస్పెన్షన్




**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లుకు చెందిన మాజీ ఎమ్మెల్సీ, టీటీడీ మాజీ సభ్యులు మేకా శేషుబాబు ను వైసిపి పార్టీ నుంచి అధిష్టానం సస్పెండ్ చేసింది. ఈ మేరకు బుధవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ నిర్ణయంతో పాలకొల్లు వైసిపితో పాటు అన్ని పార్టీల్లో చర్చనీయాంశంఅయింది.గత టిడిపి హయంలో శేషుబాబు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు అధిష్టానంకు ఫిర్యాదు రావడంతో చాలాకాలం ఆయనకు పార్టీ పదవులు ఇవ్వకుండా పక్కన పెట్టింది. అయితే తర్వాత గత వైసిపి పాలనలో ఆయనను టీటీడీ బోర్డు సభ్యులుగా నియమించింది. ఇటీవల శేషుబాబు లయన్స్ క్లబ్లో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారు.దీంతో ఆయనను వైసిపిపార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కాగా ఈ విషయమై శేషుబాబును వివరణ కోరగా తనకు వాట్సప్లో మెసేజ్ ల ద్వారా మాత్రమే తెలుసు అని, పార్టీ నుండి ఎటువంటి సమాచారం రాలేదని వివరించారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షులుగా ముదునూరి ప్రసాదరాజు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజును నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి లేఖను విడుదల చేశారు.నర్సాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముదునూరి ప్రసాదరాజును నియమిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకుని పార్టీ కేంద్ర కార్యాలయం ద్వారా బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. పార్టీ ఆవిర్భావం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి విధేయుడిగా ఉన్న ముదునూరి ప్రసాదరాజును మరో మారు జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా, ఏ బాధ్యతను అప్పగించినా సమర్థవంతంగా నిర్వర్తించగలిగిన వ్యక్తిగా ముదునూరికి జిల్లాలో మంచి పేరే ఉంది. పార్టీని బలోపేతం చేస్తూ అందర్నీ కలుపుకొని ముందుండి నడిపించగలిగిన వ్యక్తిగా ముదునూరి అంకితభావంతో పనిచేస్తారని జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీమాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎలమంచిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రాజకీయారంగేట్రం చేసి నర్సాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా,ఇన్చార్జిగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నర్సాపురం నియోజకవర్గ ఇన్చార్జిగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నర్సాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా,ప్రభుత్వ చీఫ్‌విప్‌గా అంచలంచెలుగా ఎదిగి పార్టీ కష్ట కాలంలో ఉన్న ఈ సమయంలో బాధ్యతలను వగానవేసుకొని ముందుకు సాగుతున్న ప్రసాద్ రాజు పలువురు అభినందిస్తున్నారు. తనపై నమ్మకం ఉంచి మరో మారు పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసి ప్రసాదరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరద బాధితుల కోసం రూ.1లక్ష చెక్ సీఎంకు అందజేసిన 'జయ్యవరపు'




**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** సీనియర్ తెలుగుదేశం నాయకులు,రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామ్మూర్తి బుధవారం అమరావతిలో సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిసి వరద బాధితుల కు సాయంగా తన వంతుగా 1లక్ష రూపాయలు చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జయ్యవరపు శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఎవ్వరూ చేయలేని విధంగా చంద్రబాబు నాయుడు వరద బాధితులకు సేవ చేసి ఓటు వేసి గెలిపించుకున్న విజయవాడ ప్రజల రుణం తీర్చుకున్నారని అన్నారు.అనంతరం శ్రీరామ్మూర్తి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

విద్యా శాఖలో కీలక మార్పులు చేస్తున్న మంత్రిని అభినందించారు.ఎ శ్రీరామ్మూర్తికి అభినందనలు కాగా లక్ష రూపాయలు విరాళం ఇచ్చినందుకు శ్రీరామమూర్తిని సీఎం చంద్రబాబు అభినందించారు. మంత్రి లోకేష్ కూడా శ్రీరామమూర్తి కుటుంబాన్ని అభినందించారు ఆయన వెంట శ్రీరామమూర్తి తనయుడు శేఖర్,నవీన్ ఉన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌ని మర్యాద పూర్వకంగా కలసిన ఉప కులపతి డా.గోపాల్




**విజయవాడ/తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** విజయవాడ రాజ్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ని, డా వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె.గోపాల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఉద్యాన విశ్వవిద్యాలయం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి,ఈ మధ్యకాలంలో విశ్వవిద్యా లయం సాధించిన పురోగతి గురించి గవర్నర్‌కి తెలియజేశారు. ఈకార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. శ్రీనివాసులు ఉపకులపతి వెంట ఉన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
గురువారం,
19 సెప్టెంబర్ 2024


# ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలలో రెండో రోజు బుధవారం సేవా పక్ష ఉత్సవములు పురస్కరించుకుని మండలంలోని సీతారాంపురం సౌత్ గ్రామంలో గ్రూప్ ఆఫ్ స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీ పరిధిలో రెడ్ క్రాస్ బ్లడ్ డొనేషన్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో ఉన్న బి జె పి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు (పి వి ఆర్ ) హాజరయ్యారు. గునిశెట్టి శ్రీనివాస్,మునికోటి వెంకటేశ్వరరావు,,మారంపూడి రాము, మారు బోయిన రామాంజనే యులు, కొండవీటి వీర రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ




నర్సాపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం "స్వచ్ఛత హి సేమ2024" పక్షం రోజుల (15 రోజులు) కార్యక్రమములో భాగముగా బుధవారం మున్సిపల్ ఆఫీసు నుండి స్థానిక బస్ స్టాండ్ సెంటర్ వరకు "స్వాభావిక స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత" అనే నినాధాలతో ప్ల కార్డులు చేత పట్టుకుని స్వచ్ఛత- పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ పాల్గొన్నారు. ఈకార్య క్రమంలో కమిషనర్ ఎమ్. అంజయ్య, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ మెంబర్లు,ఇతరప్రజా,మున్సిపల్ సిబ్బంది,సచివాలయముల సెక్రటరీలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పెదవేగి మండలంలో మెక్సికో ప్రతినిధుల పర్యటన




పెదవేగి,మేజర్‌న్యూస్:ఏపీసీఎన్ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) కార్యక్రమంను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించేందుకు రైతు సాధికార సంస్థతో దీర్ఘకాలికంగా పని చేయాలని ఆశిస్తున్నట్లు అంతర్జాతీయ దాతృత్వ సంస్థ నౌ పార్టనర్స్ ప్రతినిధి లియోనార్డో సిల్వా డి ఆంద్రేడ్ స్పష్టం చేశారు. రైతు సాధికార సంస్థ రైతుల సంక్షేమమే కాకుండా గాలి, నీరు, భూమి,ఆరోగ్యం, తదితర అనేక అంశాలను దృషిలో ఉంచుకొని కార్యక్రమం అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ "ఏపీసీఎన్ఎఫ్" (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) ద్వారా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు విచ్చేసిన మెక్సికో దేశ ప్రతినిధి బృందం తమ 7 రోజుల పర్యటనలో భాగంగా ఈ నెల 18 వ తేదీ బుధవారం నుంచి 3 రోజుల పాటు ఏలూరు జిల్లాలో పర్యటిస్తోంది. మెక్సికో ప్రభుత్వ ఏరియా డైరెక్టర్ డియాజ్ మరియా నేటివిటీ నేతృత్వంలో పర్యటిస్తున్న ఈ బృందంలో వ్యవసాయ పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, రైతులు కూడా ఉన్నారు. వీరితో పాటు అంతర్జాతీయ దాతృత్వ సంస్థ నౌ పార్టనర్స్ నుంచి లియోనార్డో సిల్వా డిఆంద్రేడ్,రెన్నే వాన్ గ్రిన్స్వెన్‌లు కూడా రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ముందుగా ఎస్.రామ చంద్రుడు వ్యవసాయ క్షేత్రంలో పర్యటించారు. కౌలు రైతు బొప్పన గిరిధర్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి కొబ్బరి,కోకో, వక్క పంటలతో పాటు వివిధ రకాల పండ్ల తోటలను పరిశీలించారు. అనంతరం గిరిధర్ అనే రైతు పొలంలో ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించి అక్కడ సమావేశమైన ప్రకృతి వ్యవసాయ రైతులతో చర్చించారు. ఆతర్వాత కే.ఎస్.రాయ్ వ్యవసాయ క్షేత్రాలలో కూడా ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన వివిధ రకాల పంటలను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ బాష, రైతు సాధికారసంస్థ ప్రాంతీయ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అరుణ,అంతర్జాతీయ ఆపరేషన్స్ డైరెక్టర్ స్మితా జాకోబ్, థిమాటిక్ లీడ్ సురేష్, మధు ప్రీతి, పావని, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతారావు తదితరులు మెక్సికో బృందం వెంట ఉన్నారు.

# వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణి



పాలకొల్లు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మన ప్రధాని నరేంద్ర మోడీ 74 వ జన్మదిన ఉత్సవం వేడుకలు భాగంగా రెండవ రోజు విశ్వమాన వేదిక వృద్ధాశ్రమంలో జక్కంపూడి కుమార్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లి నరసింహమూర్తి జక్కంపూడి కుమార్ మామిడి శివయ్య గూడాల ఈశ్వర్ చందర్ కె.వి కృష్ణ వర్మ కొల్లి కొండ ప్రసాద్ గవర్, పవన్ నాయుడు మల్లవోలు సురేష్ బొక్క నరసింహమూర్తి మల్లెల సురేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భట్లమగుటూరులో స్వచ్ఛతాహి సేవ




పెనుమంట్ర,మేజర్ న్యూస్ : భట్లమగుటూరులో గ్రామ పంచాయతీ సర్పంచ్ బయ్యే సుగుణమ్మ సెక్రటరీ సుబ్బలక్ష్మి వార్డ్ మెంబర్స్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో రెండో రోజు గ్రామ రెండు స్కూళ్లలో పాఠశాల పిల్లలు పాల్గొన్నారు పారిశుద్ధ్యం కార్యక్రమంలో పాల్గొని మానవహారం చేసి పారిశుద్ధ్యం కోసం తమ తమ తల్లిదండ్రులకు తెలియపరుస్తామని అన్నారు. గ్రామ సర్పంచ్ మరియు సెక్రెటరీ వార్డ్ మెంబర్స్ గ్రామ వీధులలో పారిశుధ్యం చేసి ముగ్గు చెల్లించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

టి.నరసాపురం,మేజర్‌న్యూస్: మండలంలో ఎర్రచందనం పండించిన రైతుల పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని మండలంలోని మక్కినవారిగూడెం, కృష్ణాపురం, గంగినీడుపాలెం గ్రామాలకు చెందిన రైతులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని కొల్లివారిగూడెంలో రైతు సిరిమళ్ళ సూర్యప్రకాష్ కు చెందిన ఎర్ర చందనం తోటలో రైతులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్య ప్రకాష్ తో పాటు ముళ్లపూడి రఘు, సిరిమళ్ళ వెంకట సత్యనారాయణ అనే తదితర రైతులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 10 మంది రైతులు గత 25 నుండి కొందరు,41 ఏళ్ల నాటి నుండి కొందరు రైతులు కొల్లివారిగూడెం, కృష్ణాపురం, మక్కినవారిగూడెం, ఏపిగుంట, గంగినీడుపాలెం తదితర గ్రామాల్లో ఎర్ర చందనం సాగు చేపట్టామని సుమారు వెయ్యి కి పైగా ఎర్ర చందనం చెట్లు ఉన్నాయన్నారు. ఎర్రచందనం సాగు మంచి ఆదాయం వస్తుందనే ఆశతో చేపట్టామని కాని ఆ చెట్లను ఎవరూ కొనుగోలు చెయ్యడంలేదన్నారు. ఎంతో మంది దళారులు వచ్చి వెళుతున్నారే కాని కొనడం లేదని వాపోయారు. ఎర్రచందనం చెట్లు అమ్మకాలు జరిగితే తమ ఇబ్బందులు తీరతాయనుకున్నామని కాని గత 25 ఏళ్ళుగా చెట్లను కొనేవారు లేక ఆదాయం రాక ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు వాపోయారు.

## విద్యుత్ మంత్రిని కలిసిన మీటర్ రీడర్స్



నర్సాపురం,మేజర్‌న్యూస్ : ఎన్నో ఏళ్లుగా ఉన్న విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం సభ్యులు బుధవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని కలిసి వినతిపత్రం అందించారు. 20 ఏళ్లుగా మీటర్ రీడింగ్ చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎస్కో ఎకౌంటు ద్వారా జీతాలు చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. 2018 సంవత్సరంలోఅప్పటి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావు లు రీడర్స్ కు అదనంగా బిల్లులు కలెక్షన్ చేసే అవకాశం కల్పించాలని నెల రోజులపాటు పని ఉండేలా చూడాలని జీవో ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం ఆ జీఓ ను బుట్ట దాఖలు చేసిందని మంత్రికి వివరించారు. ఎస్కో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అమరావతి సచివాలయంలో మంత్రిని కలిసిన వారిలో ఓ శ్రీనివాస్, మల్లేశ్వరరావు, కే చంద్రశేఖర్, సిహెచ్ శ్రీనివాస్, ప్రవీణ్, ఏ సాయిరాం, కె విజయబాబు, ఆదినారాయణ,వెంకటేశ్వరరావు,ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఆర్ఎంపి పిఎంపి డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు



పాలకొల్లు,మేజర్‌న్యూస్: లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు ప్రముఖ ఎండి జనరల్ మెడిసిన్ తిరుమల హాస్పిటల్ అధినేత వట్టూరి రమేష్ ఆధ్వర్యంలో పీఎంపీ ఆర్ఎంపీ డాక్టర్లకు పలు సలహాలు సూచనలు చేశారు, సీజనల్ వ్యాధులు పట్ల వాటి లక్షణాలు పై ప్రత్యేక సదస్సు నిర్వహించి పేద బలహీనవర్గాలకు, వైద్యం అందుబాటులో ఉండే విధంగా తిరుమల హాస్పిటల్ నందు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు దీని వినియోగించు కోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పీఎంపీ ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రరావు కార్యదర్శి అంబటి శేషగిరి తౌడ్రాజు, జయరాజు పలువురు పాల్గొన్నారు, అనంతరం డాక్టర్ రమేష్ కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు,

## సిసిఎస్ ఎస్ఐ నరసింహారావు గుండెపోటుతో మృతి



ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు సిసిఎస్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న డి.నరసింహారావు (60) బుధవారం రాత్రి ఏలూరు గ్రీన్ సిటీలోని ఆయన నివాసంలో గుండె పోటుతో మరణించారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## గూటాల ధాన్యం కేంద్రాలను అకస్మిక తనిఖీ చేసిన జెసి



పోలవరం,మేజర్‌న్యూస్: మండలంలోని గూటాల 2 ( కొత్త పట్టిసీమ)ధాన్యం కొనుగోలు కేంద్రంను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పీ .ధాత్రి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి కావలసిన పరికరాలన్నీ కూడా అందుబాటులో ఉన్నవిలేదా అని పరిశీలించి ఉన్నారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ గత సంవత్సరంలో వచ్చిన గోనె సంచులు సమస్య, మిల్లు మ్యాపింగ్, మిల్ గ్యారంటీలు, టార్గెట్లు, రవాణా నిమిత్తం లారీలు తదితర సమస్యలను ఇబ్బంది లేకుండా రైతులు ధాన్యం కొనుగోలు సౌకర్యవంతంగా వినియోగించుకునేలా చూస్తానని తెలియజేశారు. కొత్త పట్టిసీమ సొసైటీ గోనె సంచులకు కూడా పరిశీలించడం జరిగినది. మండలంలో గోనె సంచులు నిల్వ నిమిత్తం నాలుగు గోడౌన్లు ఏర్పాటు చేయడం జరిగినది. ఈకార్యక్రమంలోమండలతాసిల్దార్ బి.ఎస్.వి.ఎస్. ఆర్.ఎల్ రాజు, మండల వ్యవసాయ అధికారి కే రాంబాబు , గ్రామ రెవెన్యూ అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అతితక్కువ కాలంలో నిందితులను అరెస్టు చేసిన పోలీసులకు డిజిపి ప్రశంసలు



ఏలూరు, మేజర్ న్యూస్: ఇటీవల కాలంలో జరిగిన నేరాలు వాటిని అతి తక్కువ సమయాలలో నిందితులను అరెస్ట్ చేసిన వారికి రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమల ప్రశంస పత్రాలను అందించారు. ఇందులో భాగంగా ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలోని ఓ గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారనికి పాల్పడిన వ్యక్తిని అత్యాధునిక పరిజ్ఞానం వినియోగించి అతి తక్కువ సమయంలో పోలీసులు చేదించారు ఈ కేసుకు సంబంధించి ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ నూజివీడు రూరల్ సిఐ రామకృష్ణ నిడమర్రు సిఐ సుభాష్ లకు రాష్ట్ర డిజిపి ప్రశంస పత్రాలను అందించారు. నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలో అత్యాచార నికి గురైన మైనర్ బాలిక భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ నూజివీడు సర్కిల్ ఎస్సైలు సంయుక్తంగా 1లక్ష రూపాయల విరాళాన్ని బాధ్యత బాలిక తల్లిదండ్రులకు రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు చేతుల మీదుగా వారికి చెక్కును అందించారు. ఈ లక్ష రూపాయల విరాళంలో జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ రూ.50వేలు, మిగిలిన పోలీసు సిబ్బంది కి 50 వేలు వారి సొంత సొమ్మును బాలిక తల్లిదండ్రులకు అందజేశారు.

# కీచకుడిని కఠినంగా శిక్షించకపోతే ఉద్యమం

### జిల్లా వైసిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరావు డిమాండ్




కైకలూరు, మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా కేంద్రం ఏలూరు పట్టణం లోని అమీనాపిటలోని,శ్రీ స్వామి దయానంద సరస్వతి సేవా ఆశ్రమాల, అధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహం వార్డెన్ భర్త శశి కుమార్ బాలికలను లైంగికంగా వేధించిన నేపథ్యంలో ,అతనిని కఠినంగా శిక్షించాలని, ఏలూరు జిల్లా వైఎస్సార్‌పార్టీజిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. కైకలూరు స్థానిక పార్టీ కార్యాలయం నందు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా నాగేశ్వరావు మాట్లాడుతూ, వసతి గృహాన్ని నిర్వహకులు సేవాభావంతో ఏర్పాటు చేయగా, అందులో పేద,మధ్యతరగతికుటుంబాలపిల్లలు వినియోగించుకుంటు న్నారని, అటువంటి పిల్లలకు ఈ విధమైన వేధింపులు జరగడం చాలా విచారకరమని అన్నారు. ప్రభుత్వం బాలికలకు అండగా నిలిచి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. హస్టల్ వార్డెన్ మణిశ్రీ ని, భర్త శశి కుమార్‌లను కఠినంగా శిక్షించాలని అన్నారు. దీనిపై చర్యలు తీసుకోక పోతే జిల్లా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సంఘటన పై జిల్లా ఎస్పీ,జిల్లా కలెక్టర్ కు పార్టీ తరుపున ఫిర్యాదు అందిస్తామని తెలిపారు.

# అన్నిధానాల కన్నా అన్నదానం గొప్పది




రాష్ట్ర దళిత నాయకుడు,సామాజిక కార్యకర్త తెన్నేటి సురేష్ మాదిగ

నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ : మండలంలోని రుస్తుంబాద, కృష్ణ బాబు కాలనీకి చెందిన లక్కవరపు కరుణమ్మ జ్ఞాపకర్థం ఆమె కుమారుడు ప్రసాద్ బుధవారం రుస్తుంబాద లెప్రసీ కాలనీలో సుమారు రెండు వందల మందికి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర దళిత నాయకుడు, షాలేమ్ సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు తెన్నేటి సురేష్ మాదిగ అతిథిగా పాల్గొని ఆయన చేతులమీదుగా కాలనీ వాసులకు భోజన ప్యాకెట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనదని అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని అన్నారు. అన్నదానం చేస్తే మాత్రం దానంతీసుకున్నవారినిపూర్తిగాసంతృప్తి పరచవచ్చున న్నారు. కరుణమ్మ జ్ఞాపకర్థం ఆమె కుమారుడు ప్రసాద్ ప్రతీ యేటా అన్న కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో లక్కవరపు ప్రసాద్, చెట్టుం చిట్టిబాబు, దిద్దే జాన్ బాబు, దిద్దే చంటిబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై అలసత్వం వద్దు

### చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ



నరసాపురం,మేజర్‌న్యూస్ : పట్టణంలో పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే స హించేది లేదని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అన్నారు. బుధవారం మునిసిపల్ కమీషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రిలు, వర్కర్స్ అసోసియేషన్ నాయకులతో రివ్యూ సమావేశము ఏర్పాటుచేశారు.

ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూపారిశుధ్య నిర్వహణ, సరిగ్గా లేకపోతే అంటువ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నదని, పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల ప్రబలి జ్వరాలు వస్తున్నాయని, పారిశుద్ధ్య సిబ్బంది ఈ విషయంలో అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగాఅలసత్వం వహించేవారిపై తగు శాఖాపరమైన చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించినారు.

# మార్టేరులో 2కే రన్



పెనుమంట్ర, మేజర్ న్యూస్ :మార్టేరు పంచాయతీ వారి ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ భారత్‌లో భాగంగా 2కే రన్ నిర్వహించారు ఈ 2%ఎ% రన్‌లో మొదటి, రెండవ విజేతలుగా ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ కు చెందిన మొదటి విజేతగా షేక్ సిరాజ్ బాషా, రెండవ విజేత, మునకల సాంబ సూర్య గెలుపొండటం గర్వకారణం అని ట్రస్ట్ ఫౌండర్ ఇంటర్నేషనల్ బాస్కెట్బాల్ ప్లేయర్ సత్తి సుబ్బన్న రెడ్డి అన్నారు ట్రస్ట్ సభ్యులు మురళి శ్రీను, లక్ష్మణ రెడ్డి, రామారెడ్డి, సోమరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రశంసలు తెలియచేసారు వీరికి ప్రతిరోజూ కోచింగ్ ఇస్తున్న తేజ కృష్ణరెడ్డికి మార్టేరు స్కూల్ ఆటల మాస్టారు కర్రి కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు అన్నారు స్వచ్ఛా భారత్ నిర్వహించిన మార్టేరు గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్ కి పంచాయితీ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## వరద బాధితుల కోసం విరాళాల సేకరణ


### ఎమ్మెల్యే బొలిశెట్టికి అందచేత



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: తుఫానులో వరదలతో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులను ఆదుకునేందుకు కొణిదల పవన్ కళ్యాణ్ వారి స్ఫూర్తితో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపుమేరకు బుధవారం తాడేపల్లిగూడెం శ్రీనివాస మోడల్ రైస్ మిల్ అసోసియేషన్ వారు 15 లక్షల రూపాయలు చెక్కును స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ కు అందజేశారు. వీరితోపాటు దర్శిపర్రుకు చెందిన సర్పంచ్ దంపతులు కోలా శేష వేణి, మార్కండేయలు 50 వేలు,కోడే కాళీ 50 వేలు, మారంపల్లి జనసైనికులు, తోట సత్యనారాయణ 30 వేలు అందజేశారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాను వరదలతో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అలానే మానవ దృక్పథంతో ప్రతి ఒక్కరు మన పట్టణం నుంచి వరద బాధితులకు సహాయార్థం విరాలను అందరం సేకరించేలా ముందుకు రావాలని కోరారు.

## రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు

### పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



పెంటపాడు,మేజర్‌న్యూస్: పెంటపాడు మండలం అల్లంపురం హైవే నుంచి ప్రత్తిపాడు గ్రామం వైపు వెళ్లే రోడ్డు మరమత్తు పనులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దగ్గరుండి పరిశీలించారు. నూతన ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఎమ్మెల్యే శ్రీనివాస్ సమస్యలపై దృష్టి సారించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిపై గాలికి వదిలేసిన విషయం అందరికీ తెలిసినదే.

ఈ రోడ్డుకు నిత్యం అనేక వాహనాలు, పాదచారులు, వాణిజ్య రవాణా వాహనాలు చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తించి ఆ రోడ్డును సందర్శించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జరుగుతున్న తాత్కాలిక మరమత్తు పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కాళ్ళ గోపికృష్ణ, పైబోయిన వెంకటరామయ్య, చెరుకూరి జగత్ సోమశేఖర్, కూచిపూడి వెంకటరత్నాజీ, బి ముకేష్, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి
గురువారం,
19 సెప్టెంబర్ 2024



# డీజీపీతో ఎమ్మెల్యేలు చింతమనేని, బడేటి చంటి భేటీ





ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరులోని రేంజ్ కార్యాలయంలో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఈసందర్భంగా పోలీస్ వాహనాలు, సిబ్బంది కొరత సమస్యను పరిష్కరించాలని, పెదవేగి పోలీస్ స్టేషన్‌కు శాశ్వత భవన నిర్మాణం, పెదవేగి సర్కిల్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలనికోరారు. పోలీసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిజిపినీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. కాగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి)డిజిపి ద్వారకా తిరుమలరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరులో శాంతి భద్రతల సమస్యలను వివరించారు.

# విజయవాడ వరద భాదితులకు పాస్టర్ల సంఘం సహాయం



పోలవరం, మేజర్ న్యూస్:విజయవాడ వరద భాదితులకు పోలవరం మండల ప్రేయర్ టీం సభ్యులు బుధవారం నిత్యావసరాల కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దైవ జనులు పిజె సుధాకర్ మాట్లాడుతూ మండల పాస్టర్ల నంఘం ఆర్థిక సహాయంలో 1లక్ష రూపాయల విలువైన నిత్యావసరాల కిట్లు విజయవాడలో సింగ్ నగర్, వైఎస్సార్ కాలనీ వరద బాధితులకు 275 కిట్లు పంపిణీ చేయడం జరిగిం దన్నారు. ప్రభువు చెప్పినట్లు బాదలలో ఇబ్బందులలో ఉన్నవారికి సహాయమందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో దైవజనులు బి జయరాజు, మోజెస్ శాస్త్రి ఇమ్మానుయేలు, క్రిష్టావర్, జోసెఫ్ రాజు, నెహెమ్యా, ప్రశాంత్, ఒలీవర్ డేవిడ్ పాల్గొన్నారు.

# ఛాంబర్స్ కళాశాల ప్రాంగణ ఎంపికలో 16 మందికి ఉద్యోగాలు



పాలకొల్లు,మేజర్‌న్యూస్:స్థానిక బిఆర్‌ఆర్ జీకేఆర్ చాంబర్స్ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో వికాస కాకినాడ వారి సహకారంతో బుధవారం ఐసాన్, ఇంజి, డీఎస్సీ, ఇండో ఎంఐఎం, హుందాయి మొబీస్, రిప్యుటేటెడ్ ఫార్మా కంపెనీలకుప్రాంగణంఎంపికలు నిర్వహించబడినవి. ఈ ప్రాంగణ ఎంపికలకు 68 మంది అభ్యర్థులు హాజరు అవ్వగా 16 మంది అభ్యర్థులను ఎంపిక చేసినారని, వీరికి జీతము ఇతర ఎలివేన్స్ కలిపి సుమారు 18 వేలు నెలకు అభ్యర్థులకు వేతనం వుంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డా.డి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు మాట్లాడుతూ విద్యా అనంతరం ఉద్యోగ అన్వేషణలో ఉన్న విద్యార్థుల సౌకర్య గా ఈ ప్రాంగణ ఎంపికలు తమ కళాశాలలో చేపట్టడం ఆనందదాయకంగా ఉందని,క్రమశిక్షణ , లక్ష్యనిర్దేశం, సమయస్ఫూర్తితో మెలిగి ఇంటర్వ్యూలలో పాల్గొనాలని,ఉద్యోగఅవకాశాలను అందిపుచ్చుకోవాలని అభ్యర్థులకు ఉద్దేశించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కలిదిండి రామరాజు అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రాంగణ ఎంపికలకు కళాశాల యాజమాన్యం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ ప్రాంగణ ఎంపికలకు వివిధ కంపెనీల హెచ్.ఆర్‌లు నవీన్ వై బాబు , రాజా రమేష్ అభ్యర్థులకు గ్రూప్ డిస్కషన్ హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఇంచార్జ్ యు.జానకిరామయ్య, టీ.మీనా, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 20న మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ పోటీలు



భీమడోలు, మేజర్ న్యూస్: భీమడోలు హై స్కూల్ వేదికగా ఈనెల 20వ తేదీన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు, గేమ్స్ విభాగం మండల కన్వీనర్ వి. వెంకటేశ్వరరావు తెలిపారు. ఇదే క్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి వారిని ఉంగుటూరు నియోజకవర్గం జరిగే క్రీడా పోటీలకు భీమడోలు మండల ప్రతినిధులుగా పంపనున్నట్లు ఆయన చెప్పారు. క్రీడా పోటీలు అండర్- 14, అండర్ -17 విభాగాలలో ఉంటాయన్నారు. ఇక పోటీలను అథ్లెటిక్స్, యోగ, చదరంగం, షటిల్, కబడి, వాలీబాల్ అంశాలలో నిర్వహించేందుకు అధికారులు నిర్ణయించారని చెప్పారు.

# మలాథిన్ స్ప్రేయింగ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మూడవ విడత దోమల నివారణ చర్యలలో భాగంగా మలాథియన్ స్ప్రేయింగ్ పనులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం తాటాకులగూడెం గ్రామపంచాయతీ బర్రింకలపాడు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వలన డెంగ్యూ వ్యాధి ప్రభలే అవకాశం ఉన్నందున స్ప్రేయింగ్ పనులు ప్రతి ఇంటికి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అలాగే అవసరమైన ప్రాంతాలను గుర్తించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు ఓ. వి పెద్దిరాజు, హెచ్ వి. నాగరత్నం, ఏఎన్ఎం లు ఆశాలు సర్పంచ్ వనమా రాంబాబు కార్యదర్శి వరలక్ష్మి పాల్గొన్నారు.

# బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి




**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరులో ప్రైవేట్ వసతి గృహంలో బాలికలపై లైంగిక దాడులకు పాల్పడిన శశి కుమార్‌ను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం నగర కార్యదర్శి పి కిషోర్ డిమాండ్ బుధవారం పార్టీఆఫీస్ నందు జరిగిన నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,చిన్నారులు పట్ల రోజురోజుకి లైంగిక వేధింపులు దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం . ఇటువంటి దాడులకు పాల్పడుతున్న దోషులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు వెంటనే వేయకపోవడం వల్ల ఇవి పెరుగుతున్నాయని . ఏలూరులో వెలుగులోకి వచ్చిన అమీనా పేట ప్రైవేటు వసతి గృహంలో వార్డెన్ భర్త శశి కుమార్ అనే వ్యక్తి వరుసగా బాలికలపై లైంగిక దాడులు పాల్పడటం చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అమీనాపేటలో నిర్వహిస్తున్న ప్రైవేటు వసతి గృహం నకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని తెలుస్తుందని .అన్నారు కాబట్టి వెంటనే జిల్లా , ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని కిషోర్ డిమాండ్ చేశారు. ఇంకా ఈసమావేశంలో వి,బిజగన్నాధ,కె,రామాంజనేయులు,జి.రవి కిషోర్,విఎన్ ప్రసాద్, వైఎస్ కనకారావు,హైమఎం.అరుణకుమారి పాల్గొన్నారు.

# శ్రీదేవి నర్సింగ్ హోమ్‌లో అరుదైన 9కేజీల కణితి గర్భసంచితో పాటు తొలగింపు





**పాలకొల్లు,మేజర్ న్యూస్:**పట్టణంలోని శ్రీదేవి నరసింహాంలో డాక్టర్ ఉండి అప్పారావు సోమవారం సాయంత్రం కోనసీమ జిల్లా అంతర్వేది గ్రామానికి చెందిన వరికుర్తి లక్ష్మి అనే మహిళకు శస్త్ర చికిత్స చేసి గర్భసంచితో పాటు అరుదుగా పెరుగుతున్న తొమ్మిది కేజీల కణతను తొలగించారు. డాక్టర్ అప్పారావు మాట్లాడుతూ 40 ఏళ్ల వైద్య చరిత్రలో ఇటువంటి అరుదైన ఆపరేషన్ మొదటిసారి చేశానని సిటీలోనే పెద్ద ఆస్పత్రిలోనే ఇటువంటి ఆపరేషన్లు చేస్తారని ఆయన అన్నారు. ఆపరేషన్ చేయించుకున్న లక్ష్మీ ఆరోగ్యమంతంగా ఉందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా లక్ష్మిని సూర్య ప్రతినిధి వివరాలు అడుగగా తాను జీవనోపాధి కోసం గల్ఫ్ లో ఉంటున్నానని అక్కడ కొద్ది కాలంగా నొప్పి వస్తుండటంతో ఆ నొప్పిని భరిస్తూ పని చేస్తూ వచ్చానని పది రోజుల క్రితం అంతర్వేదిక వచ్చానని నొప్పి తగ్గకపోవడంతో డాక్టర్ అప్పారావు కు చూపించగా స్కానింగ్ చేపించి కర్పసంచితోపాటు పెద్ద సైజు కనిత ఉందని నిర్ధారించారని సోమవారం సర్జరీ చేసి కణత తొలగించారని తాను ఇప్పుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నానని ఆమె తెలిపింది,

# దివ్యాంగులు ముందుకు రావడం అభినందనీయం

**ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు**



**భీమడోలు,మేజర్ న్యూస్:** తన పిలుపుకు స్పందించి విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు భీమడోలు మండలానికి చెందినదివ్యాంగులు ముందుకు రావటం అభినందనీయమని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. భీమడోలు కేంద్రంగా పనిచేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి శాఖ సభ్యులు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు రూ.6,100 సమకూర్చారు. ఈ మొత్తాలను బుధవారం శాసనసభ్యులకు ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల వితరణను శాసనసభ్యులు అభినందించారు.

# 384 ధాన్యం కొనుగోలు కేంద్రాలు గుర్తింపు



**భీమవరం, మేజర్‌న్యూస్:** జిల్లాలో 384 రైతు సహాయక కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, తొలి విడతగా తాడేపల్లిగూడెం మండలంలో అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సూచించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై పలు స్థాయిలలో పర్యవేక్షణ నిమిత్తం జిల్లా,డివిజనల్, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం కావలసిన గోనెసంచులు, రవాణా కొరకు కావలసిన వాహణములను సమకూర్చడం జరుగుచున్నదన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో రైతులకు ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు విధానంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుచున్నదని తెలిపార రైతు సహాయక కేంద్రములలో కావలసిన మానవ వనరులను టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్పర్‌లను సమకూర్చడం జరుగుచున్నదని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లకు, డే టా ఎంట్రీ ఆపరేటర్లకు, హెల్పర్లకు, కస్టోడియన్ అధికారులకు, రైస్ మిల్లు సంబంధిత వ్యక్తులకు మాస్టర్ ట్రైనర్ ల చేత పలుమార్లు జిల్లా, డివిజనల్, మండల, గ్రామ స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించుటకు ప్రణాళికను రూపొందించడం జరిగినదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పండుగ వాతావరణంలో పౌష్టికాహార మహోత్సవాలు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని అంగన్వాడి సెంటర్ లో సామాజిక వేడుకలు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించినట్లు జీ కే ఎం ఎస్ పి.లక్ష్మి సుజన తెలిపారు. అంగన్వాడి సెంటర్లో ఒక పండుగ వాతావరణం కల్పించి గర్భిణీలు బాలింతలకు మరియు రెండు సంవత్సరాల లోపు పిల్లలు గ్రామస్తులకు అందరికీ పోషణ మరియు ఆరోగ్య సూత్రాలు మరియు ప్రభుత్వం గర్భిణీలకు అందజేసే పలు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఇది ప్రతి అంగన్వాడి సెంటర్ లో పదిహేను రోజులకు ఒకసారి ఈ వేడుక జరుపుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము అనుబంధ పోషకాహారం,ఆహారాల వైవిధ్యత గురించి,మరియు మహిళల రక్తహీనత నివారణ గురించి,పిల్లలో శారీరక పెరుగుదలకు అంచనా, మరియు శిశువు కి కేవలం తల్లిపాలు ఇవ్వాలి అనే విషయం గురించి, అనుబంధ పోషకాహారం సమయానుసార మార్పు మరియు పెంపుదల గురించి ప్రసవ సంసిద్ధత- ఆసుపత్రి మరియు గృహప్రసవం గురించి అనారోగ్యంతో ఉన్న శిశువుకు ఆహారం గర్భవతిగా ఉన్నప్పుడు సంసిద్ధత నవజాత శిశువు బాగోగులు మరియు కుటుంబ నియంత్రణ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మేరీ మరియు అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలు బాధితులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజలకు అసౌకర్యం లేకుండా మారథాన్, ర్యాలీలు

## ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో జరిగే అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీలు, మారథాన్, వంటి కార్యక్రమాల నిర్వహణలో ఆ ప్రాంతంలోని ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు వంటి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా బహిరంగ ప్రదేశాలలో నిర్వహించుచున్న ర్యాలీలు, అవగాహన సమావేశాలు, మారథాన్ వంటి కార్యక్రమాలు ఎక్కువగా ఉదయం ప్రజలు కార్యాలయాలకు వెళ్లే సమయాలలోనే ఎక్కువగా నిర్వహించడం జరుగుతుందని, అటువంటి సమయాలలో ఇటువంటి కార్యక్రమాల కారణంగా ట్రాఫిక్ రద్దీ తో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో నిర్వహించే ర్యాలీలు, అవగాహన వంటి కార్యక్రమాల కారణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఆయా కార్యక్రమాల వివరాలను ముందుగానే పోలీసు అధికారులకు తెలియజేసి వారి సమన్వయంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించడం, ట్రాఫిక్ మళ్లింపు వంటి చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

# ఘనంగా సామూహిక శ్రీమంతాలు



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: మండలంలోని గుండుగొలనుకుంట గ్రామ సచివాలయ పరిధిలో ఐసిడిఎస్ జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు సెక్టార్ లో బుధవారం ఉదయం పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండారు ధనలక్ష్మి పాల్గొని గర్భవతులను ఉద్దేశించి మాట్లాడుతూ చక్కటి పౌష్టిక ఆహారం తీసుకోవాలని డెలివరీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి గర్భవతులకు వివరించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు దాకారపు నరసింహరావు చేతుల మీదగా గర్భవతులకు సారే సేరా పండ్లతో ఘనముగా సామూహిక శ్రీమంతాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ఆశాల తల్లులు, కిషోర్ బాలికలు, పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా.. శ్రీ లక్ష్మీ గణపతి హెూమం..





ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: గణపతి నవరాత్రి ఉత్సవాలు మండల కేంద్రమైన ద్వారకాతిరుమల లో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్థానిక విఘ్నేశ్వరా యూత్ ఆధ్వర్యంలో మినీ బైపాస్ రోడ్ లోనీ కొప్పుశెట్టి వారి వీధిలో నెలకొల్పిన వినాయక స్వామి మందిరంలో బుధవారం ఉదయం శ్రీ లక్ష్మీ గణపతి హెూమాన్ని పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా వినాయకుని మందిరం వద్ద పురోహితులు,పండితులు లక్ష్మీ గణపతి హెూమాన్ని వేద మంత్రోచ్ఛారణల నడుమ ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి మండల జనసేన పార్టీ దాకారపు నరసింహమూర్తి,టిడిపి నాయకులు ఇమ్మడి రత్నాజీ హాజరయ్యారు. హెూమ నిర్వహణ నిమిత్తం ముందుగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచన,పండితులు నిర్వహించారు. తర్వాత హెూమగుండంలో అగ్ని ప్రతిష్ఠాపన జరిపి హెూమక్రతువును జరిపారు. అనంతరం హెూమం జరిపిన పురోహితులను పండితులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ హెూమం కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు దాకారపు నరసింహమూర్తి,ద్వారకా తిరుమల టౌన్ ప్రెసిడెంట్ కోట అంజిబాబు, కోపల్లి గోపి,టిడిపి సీనియర్ నాయకులు యిమ్మడి రత్నాజీ, పెద్దిరెడ్డి శ్రీనివాస్,కోపల్లి స్వామి,షాకీర్, కోపల్లి తులసి, రాజేష్, జానీ,తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు మండలంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు



భీమడోలు,మేజర్ న్యూస్: భీమడోలు మండలంలో స్వచ్ఛత హీ సేవ-2024 కార్యక్రమాలు రెండవ రోజైన బుధవారం కొనసాగాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. ప్రధానంగా దోమల నిర్మూలనకు మలాథిన్ ద్రావణాన్ని స్ప్రే చేయడం, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం తోపాటు అవగాహన సదస్సులు, ర్యాలీలు పలు గ్రామాలలో నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. కురెళ్ళ గూడెం గ్రామంలో గ్రామ సర్పంచి నాగ గౌతమి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులకు పారిశుద్ధ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం, పురవీధులలో ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. మురుగు కాలువలలో దోమల నివారణకు మలాథిన్ ద్రావణాన్ని స్ప్రే చేయడంతో పాటు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర ప్రాంతాల్లో దోమల వ్యాపించకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆ తరువాత భీమడోలు హైస్కూల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. ఇదే క్రమంలో చెత్త వ్యాప్తి చెందకుండా చూసేందుకు ఆ ప్రాంతాలలో తల్లిపేర మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని విద్యార్థులను కోరామన్నారు. ఇదేవిధంగా పర్యావరణ పరిరక్షణ గురించి ఇతరులను చైతన్యపరిచే విధానం గురించి తెలియజేశామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాసరావు,, భీమడోలు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రశస్త యాప్‌పై అవగాహన కార్యక్రమం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం మండలంలో సంజీవ్ నగర్ కాంప్లెక్స్ మీటింగ్ నందు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులకు ప్రశస్త యాప్ నందు వివిధ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగుల పిల్లల వివరములు యాప్ నందు అప్లోడ్ చేయు విధానంపై ప్రత్యేక ఉపాధ్యాయుడు ఎస్ కే బాల ఈశ్వరయ్య అవగాహన కల్పించారు. ప్రత్యేక ఉపాధ్యాయుని 21 రకాల వైకల్య లోపాలు పిల్లలు గుర్తించు విధానంపై అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ చైర్మన్ బ్రహ్మం మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలను ప్రతి ఒక్కరు ఆదరించాలని వారి విద్య అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని పిల్లల వివరములు యాప్ నందు తప్పకుండా అప్లోడ్ చేసి సమగ్ర శిక్ష ద్వారా కల్పిస్తున్న సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు అందరికీ అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ కార్యదర్శి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, మండల సిఆర్పి నగేష్, తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులకు విరాళం



**భీమవరం,మేజర్‌న్యూస్:**విజయవాడ వరద బాధితులకు అండగా ఉంటానంటూ ముందుకు వచ్చిన భీమవరం బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గన్నాబత్తుల శ్రీనివాసరావు 25 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలెక్టరేట్ ఛాంబర్ నందు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వరద బాధితులకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కృతజ్ఞతలు తెలిపారు.లి